



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 283 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 16 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :283 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 16 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## టెక్నాలజీ, ఎయిర్ కనెక్టివిటీ.. సింగపూర్ పర్యటనలో చంద్రబాబు కీలక భేటీలు

- సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- విదేశీ వ్యవహారాల మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తోనూ కీలక సమావేశం
- అమరావతి సహా అర్బన్ గవర్నెన్స్‌లో సహకారం కోరిన ముఖ్యమంత్రి
- ఏపీ నుంచి ఆక్వా, ఉద్యాన ఉత్పత్తుల దిగుమతికి విజ్ఞప్తి
- సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎయిర్ కనెక్టివిటీపై ఫలవంతమైన చర్చలు

- మిగతా 2లో




## సతీసమేతంగా రుద్రాభిషేకంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్...

- రాష్ట్ర శ్రేయస్సు కోసం లోకేశ్, బ్రాహ్మణి దంపతుల రుద్రాభిషేకం
- హైదరాబాద్ నివాసంలో మంత్రి లోకేశ్ దంపతుల ప్రత్యేక పూజలు
- ఏపీ ప్రజల సంక్షేమం కోరుతూ మహాశివుడికి లోకేశ్ పూజలు
- లోకేశ్, బ్రాహ్మణి ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

- మిగతా 2లో



## గొడ్డలి పార్టీతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

పెన్ పవర్ డెస్క్: గొడ్డలి పార్టీతో నిరంతరం అప్రమత్తంగా ఉండా లని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. వైకాపా నిత్యం కుట్రలు, కుతంత్రాలతో రాజకీయం చేస్తోందంటూ సీఎం చంద్రబాబు నిరంతం చెబుతున్న మాట నూటికి నూరు శాతం నిజమని చెప్పారు. మెగా డీఎస్సీ నిర్వహణపై గొడ్డలి పార్టీ చేస్తున్న ఆరోపణలు, దుష్ప్రచారంతో ఆ విషయం మరోసారి స్పష్టమవుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళు పూర్తయిన సందర్భంగా కర్నూలులో నిర్వహించిన విజయోత్సవ సభలో మంత్రి మాట్లాడారు. "వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు

- మిగతా 2లో






## తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం..

### ఢిల్లీలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

- తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యమెందుకని ప్రశ్న
- రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచిందన్న పవన్ కల్యాణ్
- తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం జనసేన పనిచేస్తుందన్న పవన్

- మిగతా 2లో




## 16 ఏళ్ల లోపు వారికి 'నో సోషల్ మీడియా'

### బ్రిటన్ ప్రభుత్వం సంచలన నిర్ణయం...

- 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై నిషేధం విధించిన యూకే
- పిల్లల మానసిక ఆరోగ్యం, భద్రతే లక్ష్యమన్న ప్రధాని కీర్ స్టార్మర్
- టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ సహా ప్రధాన ప్లాట్‌ఫామ్‌లకు వర్తించనున్న నిబంధనలు
- నిర్ణయాన్ని స్వాగతించిన స్వచ్ఛంద సంస్థలు

పెన్ పవర్ డెస్క్:బ్రిటన్‌లో 16 ఏళ్లలోపు చిన్నారులు సోషల్ మీడియాను ఉపయోగించకుండా నిషేధించాలని అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ ప్రపంచంలో పిల్లల మానసిక ఆరోగ్యాన్ని, భద్రతను కాపాడటంతో పాటు వారికి ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ప్రధాని కీర్ స్టార్మర్ సోమవారం

- మిగతా 2లో

## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి...

- 'కాక్‌రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై జైపూర్‌లో దాడి
- నీట్ లీక్, నిరుద్యోగంపై నిరసన తెలుపుతుండగా ఘటన
- కేంద్ర మంత్రి రాజీనామా డిమాండ్‌తో ఆందోళన
- అభిజీత్‌పై మూకదాడికి సంబంధించిన వీడియోలు వైరల్
- యువతలో ఈ పార్టీకి ఆన్‌లైన్‌లో భారీ మద్దతు


- మిగతా 2లో



## బడుల్లో బ్రేక్‌ఫాస్ట్

- 1,269 పాఠశాలల్లో ఉచిత అల్పాహార పథకం స్టార్ట్
- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు టిఫిన్ తినిపించిన స్టూడెంట్
- రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లు రీఓపెన్
- పూలు, చాక్లెట్లు ఇచ్చి స్వాగతం పలికిన టీచర్లు
- బ్రేక్ ఫాస్ట్ స్కీంతో 1.44 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

- మిగతా 2లో



## అమెరికా-ఇరాన్ డీల్.. స్వాగతించిన మోదీ



పెన్ పవర్ డెస్క్:అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ఉద్రిక్తతలను ముగించేం దుకు ఇరుదేశాలు ఓ అంగీకారానికి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో మోదీ పోస్ట్ చేశారు. "పశ్చిమాసియాలో

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# హ్యాట్రిక్ పై యోగి గురి

భారత రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉత్తరప్రదేశ్ లో ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ రికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. గతంలో లాగా కాకుండా, ఈసారి ఎన్నికలకు ముందే యోగి ఆదిత్యనాథ్ తామే సీఎం అభ్యర్థిగా బరిలోకి దిగుతారని పార్టీ జాతీయ నాయకత్వం అధికారికంగా ప్రకటించడం గమనార్హం. గత లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సాధించిన విజయాలకు బ్రేక్ వేయడమే కాకుండా, విపక్షాల ఓటు బ్యాంకును ముక్కలు చేసేందుకు యోగి మార్క్ పొలిటికల్ స్కెచ్ సిద్ధమైంది. అఖిలేష్ యాదవ్ విస్తృతంగా ప్రచారంలోకి తెచ్చిన ౹ణూ పిచ్డే, దళిత్, అల్పసంఖ్యాక్ - వెనుకబడిన, దళిత, మైనారిటీల కూటమి ఫార్ములాను దెబ్బతీయడమే యోగి ప్రధాన ఎజెండా. దీనికోసం ఇటీవల యూపీ క్యాబినెట్‌ను విస్తరిస్తూ ఆరుగురు కొత్త మంత్రులతో యోగి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ విస్తరణ వెనుక పక్కా సోషల్ ఇంజనీరింగ్ దాగి ఉంది. సమాజ్ వాదీ పార్టీ బలంగా నమ్ముకునే యాదవేతర ఓబీసీ , దళిత సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో పెద్దపీట వేయడం ద్వారా అఖిలేష్ యాదవ్ ఓటు బ్యాంకు పునాదులను కదిలించేలా యోగి వ్యూహాత్మక అడుగులు వేశారు. ఎస్పీ సాంప్రదాయ ఓటు బ్యాంకు అయిన యాదవేతర వెనుకబడిన కులాలను తమ వైపు తిప్పుకోవడం ద్వారా అఖిలేష్ ౹ణూ ముసుగును తొలగించాలని యోగి ప్లాన్ చేస్తున్నారు. సమాజ్ వాదీ పార్టీలో యాదవుల ఆధిపత్యంపై అసంతృప్తిగా ఉన్న ఇతర ఓబీసీ ఉప-కులాలను మౌర్య, కుర్మీ, నిషాద్, రాజ్‌భర్ వంటి వర్గాలను బీజేపీ తన వైపు తిప్పుకుంటోంది. ఇందుకోసం చిన్న చిన్న ప్రాంతీయ పార్టీలతో పొత్తులను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఆయా సామాజిక వర్గాల చివరి లబ్ధిదారుడికి చేరేలా యోగి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కుల సమీకరణాలతో పాటు రాష్ట్రాన్ని కుదిపేసే క్రైమ్, గ్యాంగ్‌స్టర్ సంస్కృతిని ఉక్కుపాదంతో అణచివేయడం ద్వారా శాంతిభద్రతల అంశాన్ని మరోసారి తన ప్రధాన ఆయుధంగా మలుచుకుంటున్నారు. ఇక రాజకీయంగా విపక్షాలను డిఫెన్స్‌లో పడేసేందుకు యోగి ఆదిత్యనాథ్ మరోసారి తన పాత వైభవమైన 'హార్డ్ హిందుత్వ' అస్త్రాన్ని ప్రయోగించారు. ఇటీవల కుషీనగర్, గొండాలలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన నేరుగా సమాజ్ వాదీ పార్టీని రామ విరోధులు గా అభివర్ణించారు. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు దశాబ్దాల పాటు అయోధ్య రామమందిర నిర్మాణాన్ని అడ్డుకున్నాయని, 500 ఏళ్ల హిందువుల నిరీక్షణకు డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే ముగింపు పలికిందని గుర్తు చేశారు. అఖిలేష్ యాదవ్ ఇటీవల అవలంబిస్తున్న సాఫ్ట్ హిందుత్వ పాలిటిక్స్‌ను యోగి తీవ్రంగా ఎండగడుతున్నారు. అభివృద్ధి జాతీయ భద్రత అనే అంశాలను కూడా యోగి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఒకప్పుడు అల్లర్లకు, మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు బ్రహ్మోస్ మిసైల్ తయారీ కేంద్రాలు వస్తున్నాయని, పాకిస్తాన్‌ను సైతం గడగడలాడించే రక్షణ పరిశ్రమలు యూపీ గడ్డపై ఏర్పాటవుతున్నాయని ఆయన చెప్పుకొస్తున్నారు. నవ్య అయోధ్య, కాశీ విశ్వనాథ్ కారిడార్ ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించామని, గతంలో జరిగిన పరీక్షల పేపర్ లీకేజీల నిందితులను జైలుకు పంపామని వివరిస్తున్నారు. అఖిలేష్ యాదవ్ కులాల వారీగా ఓట్లను ఏకం చేసే ప్రయత్నం చేస్తుంటే.. యోగి ఆదిత్యనాథ్ మాత్రం ఆ ఓట్లను చీలుస్తూ హిందూ ఓటు బ్యాంకును ఏకం చేస్తూనే, యాదవేతర వెనుకబడిన వర్గాలను అధికారంలో భాగస్వాములను చేసే ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. గడిచిన రెండు ఎన్నికల కంటే కూడా 2027 లో యూపీ అసెంబ్లీలో భారీ మెజార్టీతో బీజేపీ తిరిగి పీఠాన్ని దక్కించుకుంటుందని యోగి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రూరమైన పొలిటికల్ మైండ్ గేమ్‌లో అఖిలేష్ యాదవ్ యోగి స్పీడ్‌ను ఎంతవరకు తట్టుకుంటారనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## సతీసమేతంగా రుద్రాభిషేకంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన అర్ధాంగి నారా బ్రహ్మణి దంపతులు సోమవారం హైదరాబాద్‌లోని తమ నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ వారు మహాశివుడికి ఈ పూజలు చేశారు. పవిత్రమైన సోమవారం సందర్భంగా, వేద పండితుల మార్గదర్శకత్వంలో ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి, శ్రేయస్సు, ప్రజా సంక్షేమం కోసం పరమశివుడి ఆశీస్సులు కోరుతూ ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. రుద్రాభిషేకం అనంతరం లోకేశ్, బ్రాహ్మణి దంపతులు ప్రత్యేక హారతి కార్యక్రమంలో పాల్గొని, వేద పండితుల నుంచి ఆశీర్వచనం స్వీకరించారు. రాష్ట్ర ప్రజల మేలు కోరుతూ మంత్రి దంపతులు ఈ పూజలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రుద్రాభిషేకం ఫొటోలను పంచుకున్నారు.

## గొడ్డలి పార్టీతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- మొదటి పేజి తరువాయి

మేలు చేయలేదు.. డీఎస్సీలు నిర్వహించలేదు. అధికారం కోల్పోయాక మాత్రం కుట్రల మీద కుట్రలు పన్నుతున్నారు. మెగా డీఎస్సీ-2025ను అడ్డుకునేందుకు, ఆ ప్రక్రియను పురిట్లోనే చంపేయడానికి ఎన్నో కేసులు వేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్.. ఓ వైపు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూ, మరోవైపు పెట్టుబడులు, ఉద్యోగావకాశాలను సృష్టించేలా పరిశ్రమలు తెస్తున్నారు. దీన్ని ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తూ తప్పుడు ప్రచారం చేయిస్తోంది. అత్యంత పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీపై ఏడాది తర్వాత ఆరోపణలు గుప్పిస్తూ ఆ పార్టీ సైకోయిజాన్ని ప్రదర్శిస్తోంది. వైకాపా పాలనతో వెంటిలేటర్‌పైకి వెళ్లిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సీఎం చంద్రబాబు బాగు చేసి ఐసీయూకి తీసుకొచ్చారు. నాడు జగన్ అమ్మఒడి ఒక్క బిడ్డకే ఇస్తే.. ఎంత మంది బిడ్డలుంటే అందరికీ తల్లికి వందనం అందిస్తున్నాం" అని నిమ్మల రామానాయుడు అన్నారు.

**సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి సమీక్ష**

అంతకుముందు కర్నూలు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి నిమ్మల సమీక్ష నిర్వహించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. మొదటి ఏడాదిలోనే హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేశామని చెప్పారు. నేటికీ రిజర్వాయర్లు, చెరువులు నిండుకుండల్లా ఉన్నాయంటే చంద్రబాబు వాటర్ మేనేజ్‌మెంట్ వల్లే సాధ్యమైందన్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతం సాగు, తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చంద్రబాబు, లోకేశ్ సూచించారని చెప్పారు. కీలకమైన గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ, గాజుల దిన్నె, వేదవతి, గురురాఘవేంద్ర ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని రామానాయుడు తెలిపారు.

## 16 ఏళ్ల లోపు వారికి 'నో సోషల్ మీడియా'

- మొదటి పేజి తరువాయి

ప్రకటించారు. డౌనింగ్ స్ట్రీట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ, "మన పిల్లలను విఫలం చేస్తున్న వ్యవస్థకు స్వస్తి పలికే సమయం ఆసన్నమైంది. ఈ నిర్ణయం ద్వారా పిల్లలకు వారి బాల్యాన్ని తిరిగి అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. టెక్ దిగ్గజాల ప్రభావం నుంచి చిన్నారులను రక్షిస్తూ, వారి సురక్షితమైన వాతావరణంలో ఎదిగేందుకు ఈ నిషేధం దోహదపడుతుందని ఆయన వివరించారు.

ఇప్పటికే ఆస్ట్రేలియాలో అమలవుతున్న విధానం స్ఫూర్తితో ఈ నూతన పాలసీని తీసుకువస్తున్నారు. దీని ప్రకారం టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్, ఎక్స్ వంటి ప్రధాన ప్లాట్‌ఫామ్‌లపై 16 ఏళ్లలోపు వారికి ప్రవేశం ఉండదు. లైవ్ స్ట్రీమింగ్, అపరిచితులతో సంభాషించడం వంటి ఫీచర్లపై కూడా ఆంక్షలు అమలవుతాయి. ఈ నిర్ణయానికి ముందు ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో దాదాపు 90 శాతం మంది తల్లిదండ్రులు ఈ నిషేధానికి మద్దతు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని పలువురు స్వాగతిస్తున్నారు. చిన్నారుల రక్షణలో ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని ఎన్ఎస్‌పీసీసీ వంటి స్వచ్ఛంద సంస్థలు పేర్కొన్నాయి. ఆన్‌లైన్ కంటెంట్ కారణంగా తన కుమార్తెను కోల్పోయిన ఎస్తర్ ఘే అనే తల్లి, ఈ నిషేధం ఎందరో పిల్లల ప్రాణాలను కాపాడగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఈ చట్టం అమలు తీరుపై నిపుణులు కొన్ని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఆస్ట్రేలియాలో ఇటువంటి నిషేధం ఉన్నప్పటికీ, చాలామంది టీనేజర్లు వీపీఎన్ వంటి మార్గాల ద్వారా సోషల్ మీడియాను వినియోగిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ సవాళ్లను అంగీకరించిన ప్రధాని స్టార్మర్, సాంకేతిక అడ్డంకులను సాకుగా చూపి చర్యలు తీసుకోకుండా ఉండలేమని స్పష్టం చేశారు. కఠినమైన వయసు ధ్రువీకరణ వ్యవస్థలతో జులై నుంచి ఈ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# బాదం పప్పు బాగోతాలు - ఎపిసోడ్ 19

# ఒక ఎస్సై బదిలీల వెనుక అసలు కథ ఏమిటి?

- వి.ఆర్‌ల నుంచి పోస్టింగ్‌ల దాకా...
- ఎక్కడికి వెళ్లినా అదే వివాదాలా..?
- పోస్టింగ్‌లు, వి.ఆర్‌లు, మామజీ ప్రభావంపై శాఖలోనే గుసగుసలు
- తొలి పోస్టింగ్ నుంచే వివాదాల వెంటాడటం
- పాలకొల్లు నుంచి పెనుమంట్ర వరకు వి.ఆర్‌ల పరంపర
- మామ జీ అండతోనే కీలక పోస్టింగ్‌లా?
- తణుకు, కొవ్వూరు, పాలకొల్లు టౌన్‌ల్లోనూ అదే కథ?
- రైడ్లలో స్వాధీనం చేసుకున్న వస్తువులపై ఆరోపణలు
- రాజకీయ ఆశ్రయం - శాఖలో చర్చనీయాంశం

**పోలీసు శాఖలో బదిలీలు, పోస్టింగ్‌లు, వి.ఆర్. (వేకెంట్ రిజర్వ్)లు సాధారణ పరిపాలనా ప్రక్రియలే. అయితే ఒక అధికారి పేరు వరుసగా ప్రతి పోస్టింగ్‌లో వివాదాలకు కేంద్రంగా మారి, అనంతరం వి.ఆర్‌కు వెళ్లి, కొంతకాలానికే మరో కీలక పోస్టింగ్‌లో ప్రత్యక్షమవుతుండటం ఇప్పుడు శాఖలోనే చర్చనీయాంశంగా మారింది. శాఖ వర్గాల్లో "బాదం పప్పు"గా పిలుచుకునే ఓ ఎస్సై కెరీర్ ప్రయాణం ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.**

ఎడిటర్ , పెన్ పవర్ తాడేపల్లి గూడెం జూన్ 15 : కాళ్ళ మొదటి పోస్టింగ్ వచ్చింది అక్కడ నుంచి రెండవ పోస్టింగ్ పాలకొల్లు రూరల్ ఎస్సై గా ట్రాన్స్ఫర్ అయ్యారు మన బాదం పప్పు.. అయితే అక్కడ కొన్ని లొసుగులు దొరకడం తో పాలకొల్లు రూరల్ నుంచి విఆర్ లోకి వెళ్ళాడు. విఆర్ లోకి వెళ్ళిన మూడు నెలలకే, మూడూ నాళ్ళ ముచ్చటగా ఎక్కడ పోయిందో అక్కడే వెతుక్కోమన్నట్టుగా మళ్లీ పాలకొల్లు రూరల్ కు పోస్టింగ్ తెచ్చుకున్నాడు.. జనరల్ ట్రాన్స్ఫర్ లో అక్కడ నుంచి తాడేపల్లిగూడెం రూరల్ కు ట్రాన్స్ఫర్ అయ్యాడు మళ్లీ జనరల్ ట్రాన్స్ఫర్ లో పెనుమంట్ర ట్రాన్స్ఫర్ అయ్యాడు.

అక్కడ కూడా రుచి మరిగిన కోడి మిద్దెక్కి కూసిందని.. కుక్క తోక వంకర లా మళ్లీ పెనుమంట్ర లో దొరికి వి ఆర్ లోకి వెళ్ళాడు. అనంతరం అర్థబలం ఉపయోగించి తణుకు ట్రాఫిక్ ఎస్సై గా చేసి తణుకు రూరల్ ఎస్సై గా ట్రాన్స్ఫర్ అయ్యాడు అక్కడ మళ్లీ కథ మొదటికి వచ్చి తణుకు రూరల్ నుంచి విఆర్ లోకి వెళ్లాడూ.. మమ జీ చక్కగా ప్లాన్ ఎగ్జిక్యూట్ చేసి విఆర్ నుంచి మళ్లీ కొవ్వూరు ఎస్సై గా బదిలీ చేయించుకున్నాడు.. అబ్బే అక్కడ కూడా అదే పాట .. కొవ్వూరు నుంచి కూడా వి ఆర్ కి వెళ్ళాడు .. అనతరం వి ఆర్ నుంచి మళ్లీ మామ జీ దయతో వెస్ట్ గోదావరి స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా వెళ్లాడు... ఇ సారి అంగబలం అర్థ బలం ఉపయోగించి మామ జీ పాలకొల్లు టౌన్ కు ఎస్సై గా పోస్టింగ్ వేయించాడు కథ మళ్లీ మామూలే సేమ్ టూ సేమ్ యదావిధిగా పాలకొల్లు టౌన్ నుంచి వి ఆర్ లో కి వెళ్ళాడు .. అక్కడ నుంచి ఈ సారి శాఖ లో ఓ పెద్ద తలకాయ కు పెద్ద మొత్తం లో దక్షిణం మామజీ సమర్పించాడని శాఖలోని తోటి ఉద్యోగులే గుసగుసలాడుకోవడం కొసమెరుపు..? ఎట్టకేలకు మొత్తానికి తాడేపల్లిగూడెం టౌన్ కు పోస్టింగ్ రప్పించుకున్నాడని ఇప్పుడు కూడా వి ఆర్ కు వెళ్ళినా .. మళ్లీ పోస్టింగ్ ఎలా వేయించుకోవాలో మామ జీ కు తెలిసినంతగా మారెవరికి తెలియదని విశ్వసనీయ సమాచారం ...? పేకాట, కోడిపందెలు, గంజాయి మాఫియా లాంటి రైడ్ లు జరిగి నిందుతులను పట్టుకున్నప్పుడు నగదు, బంగారం కొంత సైడ్ చేస్తారని, శాఖలో తోటి ఉద్యోగులే బహిరంగంగా మాట్లాడుకోవడం..? ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

కొసమెరుపు ఏంటంటే ఏ స్టేషన్ కి వెళ్ళిన కోడిపందాలు ఆడుతున్న సమయంలో కోడిపందాలు ఆడిన వారిని పట్టుకుని ఆ పట్టుకున్న సమయంలో మేలు రకం జాతి కోడి పుంజులను సైడ్ చేసి ...? తన తండ్రిని పంపించి అక్కడ నుంచి ఆ మేలురకం కోడిపుంజులను లక్షల్లో అమ్మించి వ్యాపారం చేసాడని విశ్వసనీయ సమాచారం...? సాదా సీదా కుటుంభం నుంచి వచ్చిన బాదం పప్పు కు ఈ ఉద్యోగం కూడా జ్యోతుల నెహ్రూ దయ తోనే వచ్చిందని విశ్వాసనీయ సమాచారం.... అందుకే ఎప్పుడు తన ఇంటికి కాకినాడ జిల్లా గండేపల్లి మండలం వెళ్ళిన జగ్గంపేట నియోజకవర్గం లో ఉన్న రాజకీయ నాయకుడు జ్యోతుల నెహ్రూ ను కలిసి వస్తాడని సమాచారం ... ఈ అన్నీ అంశాలపై ఉన్నతాధికారులు స్పందిస్తారా...! అధికారిక విచారణ జరుపుతారా..? లేదా అన్నది వేచి చూడాల్సిందే ....

**ఎపిసోడ్ -20**

**సాహసం చేయరా డింబకా .. ఆ అవినీతి ప్రోపర్టీల కథల చిట్టా.. ప్రాణం సత్తిపండు వద్ద ఉందిలే ..?**

# బడుల్లో బ్రేక్‌ఫాస్ట్

వేసవి సెలవుల అనంతరం తెలంగాణ వ్యాప్తంగా సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొత్త విద్యా సంవత్సరం తొలి రోజు నుంచే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలోని 1,269 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేస్తుండగా, దీని ద్వారా సుమారు 1.44 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మిగిలిన మూడు రోజులు రాగి మాల్ట్ అందిస్తారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ ఈ అల్పాహారం వర్తిస్తుంది. ఇప్పటికే అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్లను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. చాలా రోజుల తర్వాత పాఠశాలలు తెరుచుకోవడంతో విద్యార్థుల సందడి నెలకొంది. కొత్త దుస్తులు, బ్యాగులతో విద్యార్థులు ఉత్సాహంగా బడిబాట పట్టారు. విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. "పాఠశాల కేవలం పాఠాలు నేర్పే ప్రదేశం కాదు. మన వ్యక్తిత్వాన్ని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయం. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అందుకే విద్యా రంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు అనేక సంస్కరణలు చేపట్టాం" అని సీఎం తన సందేశంలో పేర్కొన్నారు. "అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పౌష్టికాహారం అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఉత్సాహంగా చదువుకోవాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో జ్ఞానాన్ని సంపాదించి, మీ కలలను సాకారం చేసుకోవాలి. విద్య అనేది ఎవరూ దొంగిలించలేని గొప్ప సంపద" అని విద్యార్థులకు సూచించారు.

# తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం..

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12 ఏళ్లు గడుస్తున్నా, ఉద్యమ అమరవీరులను సముచితంగా గుర్తించి గౌరవించడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ ఉద్యమంలో సుమారు 1,200 మంది ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "ప్రజలు ప్రాణత్యాగాలు చేసేంత గొప్ప నేల అది. అందుకే నాకు ఆ నేల పట్ల, అక్కడి ప్రజల పట్ల ఎంతో గౌరవం ఉంది. ఒక లక్ష్యం కోసం ఇంతమంది ఆత్మబలిదానాలు చేసుకుంటారా అనిపించింది" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో అమరవీరులకు నివాళులర్పించేందుకు తాను వెళ్లాలని

భావించగా, ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని ఈ సందర్భంగా ఆరోపించారు.

యువతను బలిచేసి కొందరు నాయకులు తెలంగాణలో అధికార పీఠాన్ని అధిరోహించారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమ అసలు ఆకాంక్షల సాధన కోసం జనసేన నిరంతరం శ్రమిస్తుందని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ఉండి భవిష్యత్తు ప్రయోజనాల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి...

యువతలో ఆన్‌లైన్‌లో సంచలనంగా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి జరిగింది. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో సోమవారం ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనపై కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఒక్కసారిగా చెంపపై కొట్టడంతో దీప్కే ఆత్మరక్షణ కోసం ప్రయత్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది. నీట్ పేపర్ లీక్, దేశంలో నిరుద్యోగం, విద్యా వ్యవస్థలోని లోపాలపై సీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జైపూర్‌లోని షహీద్ స్మారక్ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం జరుగుతుండగానే అభిజీత్ దీప్కేపై ఈ దాడి జరిగింది. ఆందోళన చేస్తున్న అభిజీత్‌ను ఓ గుంపు అడ్డుకుని దాడికి పాల్పడింది. దాంతో, అభిజీత్ పై దాడికి పాల్పడిన వారిని పట్టుకుని కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తలు చితకబాదారు.

కొందరు యువతను 'బొద్దింకలు' అంటూ సీజేఐ చేసిన ఓ వివాదాస్పద వ్యాఖ్యకు వ్యంగ్యాస్త్రంగా, అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో చదువుతున్న 30 ఏళ్ల అభిజీత్ దీప్కే మే నెలలో 'కాక్రోచ్ జనతా పార్టీ'ని ప్రారంభించారు. అనతికాలంలోనే ఈ ఉద్యమం యువతను ఆకట్టుకుని ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. గతంలో ఢిల్లీ, పుణె నగరాల్లో నిరసనలు చేపట్టిన ఈ బృందం, జైపూర్‌లోనూ ఆందోళనకు పిలుపునిచ్చింది. అయితే, క్షేత్రస్థాయిలో నిరసన తెలుపుతుండగా ఆయనపై దాడి జరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## అమెరికా-ఇరాన్ డీల్.. స్వాగతించిన మోదీ

- మొదటి పేజి తరువాయి

ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడింది. ఎన్నో దేశాల్లో ప్రాణనష్టం వాటిల్లింది. ఈ యుద్ధాన్ని ముగించేలా అమెరికా, ఇరాన్ అంగీకారం కుదుర్చుకోవడం స్వాగతించే విషయం. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించడం, స్వేచ్ఛా నౌకాయానం, వాణిజ్యానికి భరోసా కల్పించడంలో ఈ పరిణామం సాయపడుతుందని భారత్ విశ్వసిస్తోంది. సుస్థిరమైన తుది ఒప్పందానికి దారితీసేలా.. మిగిలిన అంశాల పైనా సానుకూల చర్చలు జరుగుతాయని విశ్వసిస్తున్నాం" అని మోదీ రాసుకొచ్చారు.

పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేలా ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని టెహ్రాన్ కూడా ధ్రువీకరించింది. దీనిపై స్విట్జర్లాండ్ వేదికగా జూన్ 19న ఇరుదేశాలు సంతకాలు చేయనున్నాయి. హర్మూజ్‌లో అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని తొలగించడం, ఈ జలసంధిని పూర్తిగా తెరవడం, ఇరాన్ చమురుపై ఆంక్షలు తదితర అంశాలపై ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలిసింది.

## టెక్నాలజీ, ఎయిర్ కనెక్టివిటీ.. సింగపూర్ పర్యటనలో చంద్రబాబు కీలక భేటీలు

సింగపూర్ లో పర్యటిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు, సోమవారం అక్కడ కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. తన రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ, సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో భేటీ అనంతరం ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్-సింగపూర్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు. ముఖ్యంగా ఏపీలోని విమానాశ్రయాల నుంచి సింగపూర్‌కు, అలాగే ఇతర ప్రాంతాలకు విమాన సర్వీసులు, ఎయిర్ కనెక్టివిటీని పెంచే అవకాశాలపై ఫలవంతమైన చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అందిస్తున్న అవకాశాలను సింగపూర్ విదేశాంగ మంత్రికి వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణ ప్రణాళికలను, దాని భవిష్యత్ దార్శనికతను ఆయనకు తెలియజేశారు. తయారీ రంగంతో పాటు సేవల రంగంలోనూ ఆంధ్రప్రదేశ్ వేగంగా అగ్రగామి రాష్ట్రంగా ఎదుగుతోందని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి లభ్యతతో పాటు, సేవల రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఏపీలో పుష్కలంగా ఉన్నాయని వివరించారు. రాష్ట్రానికి ఉన్న సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టుల ద్వారా సరకు రవాణాకు ఉన్న అనుకూలతలను ప్రస్తావించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ హైడ్రోజన్ తయారీలో ఏపీ దేశంలోనే కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు. విశాఖలో డేటా సెంటర్ ఎకోసిస్టమ్ ఏర్పాటు, ప్రపంచంతో ఏపీని అనుసంధానించే సబ్-సీ కేబుల్ ప్రాజెక్టుల గురించి తెలిపారు. అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా తీర్చిదిద్దుతున్నామని, ఉత్తరాంధ్రలో ప్రపంచ దిగ్గజ ఉక్కు సంస్థ ఆర్సెలార్ మిట్టల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశానికి ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తో ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. దాదాపు 30 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల మధ్య సహకారానికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. అమరావతి సహా రాష్ట్రంలోని ఇతర నగరాలు, పట్టణాల్లో అర్బన్ గవర్నెన్స్‌లో సింగపూర్ నైపుణ్యాన్ని, సహకారాన్ని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. టెక్నాలజీ, సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి అధునాతన రంగాలతో పాటు యూనివర్సిటీల్లో పరిశోధనలకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా సెమీ కండక్టర్ల తయారీకి అవసరమైన ఎకోసిస్టమ్, కెపాసిటీ బిల్డింగ్‌లో సహకరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం ద్వారా పండిస్తున్న పంటల గురించి సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో పండిస్తున్న ఉద్యాన, ఆక్వా ఉత్పత్తులను సింగపూర్ దిగుమతి చేసుకునే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల అభివృద్ధి ద్వారా రెండు ప్రాంతాలు కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ చర్చల సందర్భంగా సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, అమరావతి రాజధాని నిర్మాణం గురించి ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. రాజధానిలో ఏర్పాటు చేయనున్న అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాల గురించి ఆసక్తి కనబరిచారు. దీనికి చంద్రబాబు బదులిస్తూ, ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరాల్లో ఒకటిగా అమరావతి నిలవనుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ సమావేశాల్లో సీఎం వెంట రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# వదంతులు నమ్మొద్దు: కలెక్టర్ నిషాంతి

## ఈ ప్రాంత ప్రజల అభిష్టానికి అనుగుణంగానే జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుంది



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 15:** ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై వదంతులు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ప్రజలకు సూచించారు. ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజలు, ప్రతినిధుల బృందం సోమవారం పాడేరు కలెక్టరేట్‌లో ఆమెను కలిసి తమ అభిప్రాయాలు, ఆందోళనలను వినతిపత్రాల రూపంలో సమర్పించారు. వినతిపత్రాలను స్వీకరించిన కలెక్టర్ గ్రామస్థుల సమస్యలను ఓపికగా విని, వాటిని ప్రభుత్వ దృష్టికి అధికారికంగా తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సున్నితమైన ప్రాంతాల్లో సర్వేలు, క్షేత్రస్థాయి కార్యకలాపాలు చేపట్టే ముందు స్థానిక ప్రజలకు సమాచారం అందించి, సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా యంత్రాంగానికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. షెడ్యూల్డ్ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులు, స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చట్టాలు, నిబంధనలకు అనుగుణంగానే అన్ని చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రజలతో నిరంతర సంప్రదింపులు, పారదర్శకత, సమస్యల శాంతియుత పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఏ పీవో ఆదిత్య వర్మ, ఇన్‌చార్జి డీఆర్వో ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, ఆర్డీఓ బుజంగరావు, ప్రాజెక్టు ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పీఎం జన్మన్, గ్రామీణ గృహాల బకాయిలు వెంటనే విడుదల చేయాలి: గిరిజన సంఘం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 15**: పీఎం జన్మన్, గ్రామీణ గృహ నిర్మాణ పథకాల కింద నిర్మించిన ఇళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం జీకేవీధి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, పీఎం జన్మన్ గృహాలకు అదనంగా రూ.1 లక్ష, గ్రామీణ గృహాలకు రూ.75 వేల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు లబ్ధిదారులకు బిల్లులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లోని పేద కుటుంబాలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికీ, ప్రభుత్వం బిల్లులు విడుదల చేయడంలో జాప్యం చేయడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేసి గృహ నిర్మాణ లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి బకాయిలు చెల్లించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొర్రా బాలయ్య, సీపీఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు, గృహ నిర్మాణ లబ్ధిదారులు, సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ నిషాంతి

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 15:** విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సమర్పించే అర్జీలను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం పాడేరు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రతినెల మూడవ సోమవారం విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల కోసం స్వాభిమాన్ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో మొత్తం 15 దరఖాస్తులు అందాయని, వాటిని అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఏ పీవో ఆదిత్య వర్మ, జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, స్వర్ణ గ్రామ--స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ అధికారి పి.ఎస్. కుమార్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ కె. కవిత, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్ చొరవతో ఒంటరి మహిళకు ఉపాధి..
# క్లాప్ మిత్రగా నియామకం




**పాడేరు, ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 15.** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ నిషాంతి.టి చొరవతో ఓ ఒంటరి మహిళకు ఉపాధి అవకాశం లభించింది. ముంచంగిపుట్టు మండలం సుజనకోట గ్రామానికి చెందిన సమరెడ్డి జ్యోతి ఇటీవల ఐటీడీఏలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ను కలిసి తనకు జీవనోపాధి కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న కలెక్టర్ నిషాంతి వెంటనే స్పందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టాలని డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సమరెడ్డి జ్యోతిని ముంచంగిపుట్టు మండలంలోని కించాయిపుట్టు గ్రామ పంచాయతీలో క్లాప్ మిత్రగా నియమించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నిషాంతి.టి స్వయంగా ఆమెకు నియామక ఉత్తర్వులు అందజేశారు. దీంతో జ్యోతి కుటుంబానికి ఉపాధి భరోసా లభించినట్లైంది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల విక్టరీ.



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 15 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరలు పూర్తియినా సందర్భంగా అరకు నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వ విజయోత్సవ ర్యాలీ విజయవంతంగా చేసారు అరకు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి మరియు ఏపీఎస్ఆర్టీసీ.రిజనల్ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో మీటింగ్ సోమవారం అరకులో విజయోత్సవ ర్యాలీ మధ్యాహ్నం 12.00 నుండి పద్మాపురం జశీక్షన్ నుండి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ,ఆరు మండలాల కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచిలు, ఎంపీటీసీ, లు వివిధ హోదాలో ఉన్న చైర్మన్ లు డైరెక్టర్ లు, నాయకులు మరియు మండల క్లస్టర్ కన్వినర్ లు కో -కన్వినర్ లు యూనిట్ ఇంచార్జ్ లు కన్వినర్ లు బూత్ ఇంచార్జ్ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సీనియర్ నాయకులు ఈ విజయోత్సవ ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేశారు

# దుక్కటి ఎద్దుల ప్రాణం తీసిన పిడుగులు -జర్రా కొండ లో పిడుగు పాటు కు మేకలు, దుక్కిటెడ్లు మృతి

**హుకుంపేట పెన్ పవర్ జూన్ 15:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం, జర్రా కొండ పంచాయితీ, జర్రా కొండ గ్రామంలో అకాల వర్షం మరియు పిడుగుల కారణంగా అల్లూరి జిల్లా హుకుంపేట మండలం, జర్రకొండ పంచాయతీ, పిడుగుపాటుకు గుర్రై గ్రామానికి చెందిన రైతులు సిరిగం అబ్బాయి దొర, పండు దొర, నూకన్నా దొర,జర్రా వెంకట్ రాజు,ఈశ్వర్ రాజు,కొండబాబు, బేటికేరి పండన్నలకు చెందిన 9 ఎద్దులు, 2 ఆవులు, 24 మేకలు చనిపోయాయి. ఆయా గిరిజన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకొని ఆర్థిక సహాయాన్ని అందించాలని హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు, వార్డ్ మెంబర్ జర్రా ఈశ్వర్ రాజు, పీసా ఉపాధ్యక్షులు సిరిగం పొట్టి దొర ప్రభుత్వానికి, అధికారులను. వేడుకున్నారు.






# జీకేవీధిలో పేరుకుపోయిన చెత్త తొలగింపు





PEN POWER 24 NEWS
పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు

**వేతనాలు లేక విధులకు దూరం.. చెత్తతో నిండిన గూడెం సెంటర్**

గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 14:జీకేవీధి మండల కేంద్రంలోని గూడెం సెంటర్ చెత్తతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీకేవీధి పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పరిశుద్ధ కార్మికులకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో వారు పది రోజులుగా విధులకు దూరంగా ఉన్నారు. దీంతో మండల కేంద్రంలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది అని సిపిఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై సీపీఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, పరిశుద్ధ కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మికులు విధులకు దూరంగా ఉంటే స్థానిక అధికారులు పరిస్థితిని గమనిస్తూ కూడా పట్టించుకోకపోవడం విచారకరమని విమర్శించారు. చెత్త కుప్పల వద్దకు పశువులు అధిక సంఖ్యలో చేరి రహదారులపై సంచరిస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. తక్షణమే కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించి, చెత్త తొలగింపు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకుడు కొర్ర బాలయ్య పాల్గొన్నారు.

epaper.penpower.in | 2026-06-15 | Page: 3
For more details, visit epaper.penpower.in

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, జూన్ 15:** జీకేవీధి మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. రోడ్లపై చెత్తా చెదారం పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను సీపీఎం నాయకుడు బుజ్జిబాబు ఎంపీడీవో రమణబాబు దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే "వేతనాలు లేక విధులకు దూరం.. చెత్తతో నిండిన గూడెం సెంటర్" అనే శీర్షికతో జూన్ 14న పెన్ పవర్ పత్రికలో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఎంపీడీవో రమణబాబు, గ్రామ కార్యదర్శి పాల్‌కు తక్షణమే చెత్త తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు సోమవారం క్లాప్ మిత్రుల సహాయంతో మండల కేంద్రంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

# రైతులకు పెదవలస రైతు సేవా కేంద్రంలో విత్తనాల పంపిణీ



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 15:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ చేతుల మీదుగా రైతులకు విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలు, సబ్సిడీ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వీరోజి త్రిమూర్తులు, పేసా కార్యదర్శి దొరబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ కోరబు నాగశంకర్ పాల్గొన్నారు. అనంతరం రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఏకలవ్య ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం

* మండల విద్యాశాఖ అధికారి-1 యు.ఏ. నరసింహారావు




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, జూన్ 16:**గూడెంకొత్తవీధి మండల పరిధిలోని దేవరపల్లి ఎంపీపీ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఏకలవ్య 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చి ఉత్తమ ర్యాంకులు సాధించిన సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి–1 యు.ఏ. నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షలో పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి విశిష్ట ర్యాంకులు పొందడం పాఠశాలకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయం సాధ్యమైందని అన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి అభినందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి పాఠశాల, గ్రామం, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యాశాఖ అధికారులు పాల్గొననున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

# విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 15:**జీకే వీధి మండలంలోని పెదవలస రైతు సేవా కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ రైతులకు 90 శాతం సబ్సిడీతో వరి విత్తనాలు, వేపనూనె పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గిరి ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే వేసవి దుక్కులను సక్రమంగా దున్ని, అనంతరం నరుమడిని శుభ్రపరచి ఎండిన పశువుల ఎరువును కలిపి విత్తనాలు నాటాలని సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ప్రజల ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెదవలస పంచాయతీ పార్టీ అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కంకిపాటి రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి శంకర్‌రావు, కంకిపాటి శ్రీను, కంకిపాటి కిషోర్, గబుళంగి కిరణ్, గబుళంగి సన్యాసిదొర, పోతురాజు రాజేష్, కూటమి నాయకులు మరియు మాజీ సూపర్ సర్పంచ్ పోతురాజు మోహన్‌రావు, పంద్ర నూకరాజు, గబుళంగి చిన్నబ్బాయి, జర్త కేశభద్రం, పెదవలస వ్యవసాయ సహాయకుడు నాగశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామంలో వైద్య శిబిరం...!

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు చోకవు

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 15:** మండలంలోని మారుమూల గ్రామమైన ఆర్. దొడ్డవరం, పీజీ పాడు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సందేశ్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలైన ఆర్ దొడ్డవరం పీజీ పాడు. గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య శిబిరానికి వచ్చిన 54 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సందేశ్ మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు మన దగ్గరకు రావని ఆయన ప్రజలకు హితబోధ చేశారు. అనంతరం గ్రామం మొత్తం కలియతిరిగి గ్రామంలో మురికినీరు నిలవ లేకుండా ఉంచుకోవాలని మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంటింటికి తిరిగి అందరికీ హెల్త్ ఎడ్యుకేషన్ వివరంగా చెప్పారు ఈ కార్యక్రమంలో



సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్ హెల్త్ అసిస్టెంట్ దేవుడు. మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ దుర్గ భవాని, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఏపీ ఆర్ కళాశాలకు 50,000 రూపాయల విలువగల 2 కెవి ఇన్వర్టర్ పూర్వ విద్యార్థుల వితరణ.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 15.**తాము చదువుకున్న కళాశాలకు ఏదో ఒక రూపేనా సహాయం అందించాలని కళాశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సంకల్పించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థితిలో నిలవబెట్టిన కళాశాల రుణం కొంతైనా తీర్చుకోవాలని ఆశపడ్డారు. ఈ తరుణంలో చింతపల్లి ఏపీ ఆర్ ( గురుకుల) కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు కళాశాలకు ఉపయోగించే విధంగా 50 వేల రూపాయల విలువ గల 2 కె.వి ఇన్వర్టర్ ను వితరణగా కళాశాలకు అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చింతపల్లి గురుకుల కళాశాల ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహద పడిందని అన్నారు. గత ఫిబ్రవరి మాసంలో ఏర్పడిన పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులందరూ ఒక్కొక్క సమూహం ఒక్కొక్క వస్తువులను భవిష్యత్తులో సమకూర్చామని హామీని ఇచ్చారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం 50 వేల రూపాయల విలువ గల ఇన్వెర్టర్ను కాలేజీ యాజమాన్యానికి అందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్ళడానికి పూర్వ విద్యార్థులు కళాశాల యాజమాన్యం సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, సిబ్బందితోపాటు పూర్వ విద్యార్థులు యు వి గిరి, కె.వి.రమణ, జి పద్మనాభం పాల్గొన్నారు. కళాశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందిస్తూ ఉత్సాహ పరుస్తున్నారు.

## "ఉదారత" చాటుకున్న "108 సిబ్బంది"...!

పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు మార్గమధ్యంలో ప్రసవం



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 15:** కొయ్యూరు మండలానికి చెందిన 108 సిబ్బంది తమ ఉదారత స్వభావాన్ని చాటుకున్న వైనం. సోమవారం మండలంలోని బూదరాళ్ల పంచాయితీ చీడిపల్లి గ్రామానికి చెందిన రాములమ్మ పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బందికి తెలియపరిచారు. హుటాహుటిన అక్కడకుచేరుకున్న 108 సిబ్బంది ఆమెను రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకోవచ్చారు, మెరుగైన వైద్యం కొరకు నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కు తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువ కావడంతోమార్గ మధ్యలో చింతలపూడి సమీపంలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా 108 సిబ్బంది ఉదారత స్వభావాన్ని రాజేంద్రపాలెం వైద్య సిబ్బంది, రాములమ్మ కుటుంబీకులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి ఎం కొండలరావు, పైలెట్ వరప్రసాద్ పాల్గొన్నారు.

# విధులకు డుమ్మ కొడుతున్న అధికారులు.

అధికారుల పై ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సీరియస్.

సస్పెండ్ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశం.

**అరకులోయ పెన్ పవర్ జూన్15:**అరకులోయ మండలంలో శిరగం పంచాయితీ సచివాలయంలో సందర్శించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఈ సందర్భంగా సెక్రెటరీ వారం రోజుల నుంచి విధుల్లో చేరకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సెక్రెటరీ గారికి సస్పెండ్ చేయాలని జిల్లా పంచాయితీ రాజ్ డెవలప్మెంట్ అధికారి వారికి ఆదేశించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అనంతరం సిరగం గ్రామం మండల పరిషత్ పాఠశాలలో పర్యటించగా సెక్రెటరీ మాదిరిగానే పాఠశాల ఉపాధ్యాయుడు స్కూల్లో హాజరు కాకపోవటంపై వారిని చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు విధులు బాధ్యతగా నిర్వర్తించాలని హెచ్చరించారు. ప్రజల సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారికైనా సహించేది లేదని స్పష్టం చేశారు. ఇలానే నియోజవర్గంలో అనేక



అనేక గ్రామాల్లో ఆకస్మిత పర్యటనలు చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అరకులోయ సూపర్ జెడ్పీటీసీ వైసీపీ సీనియర్ నాయకులు కమ్మిడి అశోక్, అధికారులు, తదితరులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ సమస్యలను సత్వర పరిష్కారానికి చర్యలు...!


ఎంపీడీవో జీవిడి ప్రసాద్.



**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 15:** ప్రజల నుంచి వస్తున్న వినతులపై సమీక్షా చేసి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని ఎంపీడీవో జీవిడి ప్రసాద్, తహసీల్దార్ ప్రసాదరావు లు అన్నారు. కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ (గ్రీవెన్స్) సమావేశంలో ప్రజల నుంచి పరిష్కరించాలని కోరుతూ 16 మంది వినతి పత్రాలను అందించినట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. విద్యుత్, విద్యాశాఖ, ఆధార్ కార్డులు, భూమి సర్వే చేయాలని, రెవెన్యూ కు చెందిన 16 వినతులు ప్రజల నుంచి వచ్చినట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. వీటిపై ఇక్కడ కు హాజరైన రెవెన్యూ, ఇతర శాఖల అధికారులకు తెలిపి వీటిపై విచారణ చేపట్టి త్వరితంగా పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు.ఈ పీజీఆర్ సమావేశానికి ఇరిగేషన్ శాఖ మండల ఇంజినీరింగ్ అధికారి రామకృష్ణ, ఏ ఓ శివరామ ప్రసాద్, ఆర్ ఐ రాజన్నదొర, విద్యా, వైద్య, పోలీస్ శాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులందరికీ గృహాలు నిర్మించుకోవడానికి తక్షణమే నిధులను విడుదల చేయాలి.

గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్, మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 15.** ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో జియో ట్యాగింగ్ చేసిన లబ్ధిదారులందరికీ గృహాలు నిర్మించుకోవడానికి తక్షణమే నిధులను విడుదల చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్, మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి కోరారు. సోమవారం చింతపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పీఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులతో కలిసి స్థానిక ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మికి వినతపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎం జన్మన్ బకాయిల బిల్లులతో పాటు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో సర్వే చేసిన జనరల్ కేటగిరి లబ్ధిదారులైన ఆదివాసి గిరిజన జాతికి చెందిన భగత, నూక దొర, వాల్మీకి, కోటియా, కమ్మర కులాలకు చెందిన వారికి బిల్లులు చెల్లించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణ పనులను వేగవంతమైన విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పీఎం జన్మన్ గృహాల పథకం ప్రవేశపెట్టి రెండేళ్ల కాలం పూర్తయినప్పటికీ నేటికీ గిరిజన ప్రాంతంలో లబ్ధిదారుల ఖాతాలు బిల్లులు జమ కాకపోవడం విడ్డూరంగా ఉందని దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గృహ నిర్మాణ సామాగ్రి అయిన సిమెంట్, స్టీలు, ఇటుక, ఇసుక ఇతర సామగ్రి ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ధరలకు అనుగుణంగా ఒక్కొక్క గృహానికి అదనంగా బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కే వెంకటరావు, జి మహేష్, ఈ గణేష్ రావు, జి సుబ్బారావు, జి దావీదు, జి సుబ్బారావు, పి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అంగన్వాడీ హెల్పర్లకు కాల్ లెటర్ల పంపిణీ- సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 15.** చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 45 అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న కార్యకర్తలు, హెల్పర్ పోస్టుల భర్తీలో ప్రక్రియలో భాగంగా అర్హులైన అభ్యర్థులకు కాల్ లెటర్లను పంపిణీ చేసినట్లు సిడిపిఓ సిహెచ్. శ్రీదేవి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో వచ్చిన అప్లికేషన్స్ లో 92 మందిని అర్హులైన వారిగా గుర్తించడం జరిగిందన్నారు. వివిధ కారణాల దృశ్య 30 అప్లికేషన్స్ ను అనర్హమైనవిగా గుర్తించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన అప్లికేషన్స్ లో ఉన్న అభ్యర్థులు ఇంకా 14 మంది కాల్ లెటర్లు తీసుకోవడానికి రాలేదన్నారు. ఈ నెల 17వ తేదీన పాడేరులో ఇంటర్వ్యూ జరిగే క్రమంలో కాల్ లెటర్లు తీసుకోవడానికి రాని అభ్యర్థులు నేడు (16.06.26) వస్తే కాల్ లెటర్లను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మొట్టడం శరబన్న దొర

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, జూన్ 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం రింతాడా పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మొట్టడం శరబన్న దొర ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని కూడా అందిస్తున్నందున విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పీవీ ప్రసాద్, పీడీ పసుపులేటి గణేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# చింతపల్లి మాజీ తహసీల్దార్ శంకరరావు దంపతులకు ఆత్మీయ సత్కారం.




**తహసిల్దార్ సేవలు మరువలేనివి.**

**పనిచేసిన కాలంలో ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి.**

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 15.** చింతపల్లి మండలం నుంచి ఇటీవల డుంబ్రిగూడ మండలానికి బదిలీపై వెళ్లిన తహసీల్దార్ (ఎమ్మార్వో) కోట శంకరరావు దంపతులను స్థానిక రెవెన్యూ సిబ్బంది వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మండలంలో ఆయన పనిచేసిన కాలంలో రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో చూపిన చొరవను, కింది స్థాయి సిబ్బందికి అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. ఉద్యోగులతో ఆయనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని కొనియాడారు. అనంతరం శంకరరావు దంపతులను శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో వారు ఉద్యోగపరంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సిబ్బంది మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి రెవెన్యూ కార్యాలయ సిబ్బంది శిరీష, చరణ్, సింహాచలం, వరలక్ష్మి, శారద, కొండమ్మ, కృప, రాణి తదితరులు పాల్గొన్నారు.

# హైవే అధికారులు నిర్లక్ష్యం తృటిలో తప్పిన పెనుప్రమాదం



**జి మాడుగుల పెన్ పవర్ జూన్ 15** రాజమండ్రి నుంచి 516 హైవే బొడ్డవరం వరకు నిర్మిస్తున్న పనులు లంబసింగి వరకు సకాలంలో పూర్తి చేసిన లంబసింగి నుంచి పాడేరు వరకు నిర్ణీత సమయంలో పూర్తి చేయకుండా ఎక్కడబడితే అక్కడే రోడ్డుకు డైవర్షన్ చూపించకుండా ప్రమాద భరితంగా గోతులు తవ్వి మరి సూచనలు చేయకుండా హైవే అధికారులు నిర్లక్ష్య ధోరణి చూపిస్తున్నారు . దీనివల్ల ప్రజలు ప్రాణాలతో చలగాటం ఆడుకుంటున్నారాని వాహనదారులు వాపోతున్నారు జరగరానిది జరిగితే దీనికి బాధ్యులు ఎవరు హైవే అధికారులు చేతులు దులిపించుకొని మాకు సంబంధం లేదన్నట్టు చూస్తున్నారు ఇటీవల కాలంలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్న మినిమం సూచనలు కూడా పాటించకుండా రహదారి నిర్మాణాలు ఎంతవరకు సబువు అని వాహనదారులు వాపోతున్నారు ఎవరు ఎలాగ పోతే మాకెందుకులే అన్నట్టు అధికారులు నిర్లక్ష్య ధోరణి చూపిస్తున్నారుద

# చింతపల్లి మండలం , మడిగుంట గ్రామంలోగల 15 ఏళ్ల బాలిక అదృశ్యం.

- మూడు రోజులుగా ఆచూకీ కాన రాలేదు.
- తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు.

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 15.**
చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ పరిధిలోని మడిగుంట గ్రామంలో ఓ 15 ఏళ్ల బాలిక అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గత మూడు రోజులుగా బాలిక ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మడిగుంట గ్రామానికి చెందిన ఉల్లి ఈశ్వరి, అప్పలరాజు (లేటు) దంపతులకు లక్ష్మీప్రియ(15) అనే కుమార్తె ఉంది. తండ్రి అప్పలరాజు ఇదివరకే మృతి చెందడంతో, తల్లి ఈశ్వరి కూలి పనులు చేసుకుంటూ కూతురిని అల్లారుముద్దుగా పెంచుకుంటోంది. అయితే మూడు రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన లక్ష్మీప్రియ తిరిగి రాలేదు.

ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోవడంతోనే బాలిక ఇంటి నుంచి వెళ్లిపోయి ఉంటుందని భావిస్తున్నారు. బంధువుల ఇళు ,, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంత గాలించినా బాలిక జాడ లభించలేదు. దీంతో స్థానిక చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో తల్లి ఈశ్వరి ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. బాలిక అదృశ్యానికి గల కారణాలపై వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. లక్ష్మీప్రియ ఆచూకీ తెలిసిన వారు వెంటనే చింతపల్లి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



# సైబర్ నేరాలపై అవగాహన ఇస్తున్న ఎస్సై సాయిరాం పడాల్

# మహిళల భద్రత ముఖ్యం - ఎస్సై సాయిరాం పడాల్




**జి.మాడుగుల పెన్ పవర్ జూన్ (15)** మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, గంజాయి వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సాయిరాం పడాల్ తెలిపారు.

జి.మాడుగుల మండలం గెమ్మెలి పంచాయతీ పరిధిలోని కులపాడు గ్రామంలో ఎస్సై సాయిరాం పడాల్, ఏపీఎస్పీ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మహిళల రక్షణ, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, గంజాయి సాగు, వినియోగం వల్ల యువతపై పడే ప్రభావాలను వివరించారు.

అలాగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్లు, లింకుల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

# అనంతరావు మాస్టారుకు మధర్ థెరిస్సా సేవారత్న అవార్డు




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 15.** విశాఖపట్నంలో మధర్ థెరిస్సా ట్రస్టు ఆధ్వర్యంలో శెట్టి అనంతరావు మాస్టారు మధర్ థెరిస్సా సేవా రత్న రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. గత ఏడది ముంచంగిపుట్టు మండలంలోని ధారపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ ఉదయం, రాత్రి పూట ఇవ్వటం, చక్కటి విద్యను అందించడంతో ఏకలవ్య పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాస్తే ఏడు గురు విద్యార్థులు ఏకలవ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సీట్లు సాధించారు. అదేవిధంగా ఏపీ ఆర్ గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు పరీక్షలు రాస్తే ఇద్దరు విద్యార్థులు సీట్లు సంపాదించారు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చి దిద్దిన అనంతరావు మాస్టర్ కు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గత ఏడది అందించారు. పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుని గుర్తించి మధర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారు అనంతరావు మాస్టర్ ను విశాఖపట్నంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా సేవా రత్న రాష్ట్ర అవార్డును అందజేశారు. గతంలో దొడిపుట్టు, సుజనపేట, మేభ తదితర పాఠశాలలో విధులు నిర్వహించినప్పుడు విద్యార్థులకు చక్కటి విద్యా బోధ చేశారు. ప్రస్తుతం దారాపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తనను గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేయడం, అలాగే విశాఖలో మధర్ థెరిస్సా ట్రస్ట్ వారి ద్వారా రాష్ట్ర సేవా రత్న అవార్డు అందుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. దీంతో విధులు పట్ల మరింత బాధ్యత పెరిగిందని, విద్యార్థులకు చక్కటి విద్యా బోధన చేసి విద్యార్థులు పైచదువులకై ఉన్నత విద్య అందజేస్తానని అనంతరావు మాస్టారు అన్నారు. అవార్డు గ్రహీతకు పాఠశాల తోటి ఉపాధ్యాయులు, కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

# యోగా దినోత్సవం విజయవంతానికి కాజులూరులో యోగా ట్రైనర్లకు శిక్షణ

**కాజులూరు, పెన్ పవర్,జూన్ 15:** "యోగా ఫర్ హెల్తీ ఏజింగ్" అనే థీమ్‌తో ఈ నెల 21న నిర్వహించనున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కాజులూరు మండల పరిధిలో నమోదైన యోగా ట్రైనర్లకు సోమవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కాజులూరు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలోని కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో వృక్షాసనం, తాడాసనం, వజ్రాసనం, భుజంగాసనం వంటి యోగాసనాలతో పాటు ప్రాణాయామ సాధన నిర్వహించారు. మండలంలో ఇప్పటికే 391 మంది యోగా ట్రైనర్లు నమోదు అయ్యారని, వారి ద్వారా పౌరుల నమోదు కార్యక్రమం కూడా చేపట్టినట్లు తెలిపారు. జూన్ 21న జరిగే ప్రధాన యోగా కార్యక్రమం కోసం సుమారు 220 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి 15 వేల మందికి యోగా శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ మూర్తి, మండల పరిషత్ పరిపాలనా అధికారి ఆర్. పద్మలత, ఏపీవో బి.వి. లక్ష్మి, మైథిలి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# జగ్గంపేటలో మెగా రక్తదాన శిబిరం





**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 15:** ది హెల్పింగ్ వారియర్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, ఇటీవలే దివంగతులైన రాయి ప్రకాష్ చక్రవర్తి 42వ జయంతిని పురస్కరించుకొని సోమవారం జగ్గంపేటలోని శ్రీ ప్రజ్ఞ స్కూల్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.

ది జగ్గంపేట హెల్పింగ్ వారియర్స్, రాయి చక్రవర్తి మిత్ర బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కాకినాడ శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ అధినేత సతీష్ ఆధ్వర్యంలో రక్త సేకరణ జరిగింది. ఈ శిబిరంలో వంద మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ బంధువుల కంటే గొప్ప స్నేహితులను సంపాదించుకున్న వ్యక్తి చక్రవర్తి అని ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, మిత్ర బృందం ఆయన జయంతి రోజున ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని అన్నారు. దివంగత చక్రవర్తి పిల్లల చదువులకు, బంగారు భవిష్యత్తుకు శ్రీ యువసేన సతీష్‌తో కలిసి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయికి సోదరుడు చక్రవర్తి లేని లోటు తీర్చలేనిదని, సాయికి కూడా అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై రక్తదానం చేసిన వారిని అభినందించారు. పవన్ కళ్యాణ్ వీరాభిమాని అయిన చక్రవర్తి మన నుంచి దూరం కావడం బాధాకరమైన విషయమని ఆయన లేని లోటు తీరని స్నేహితులు ఈ విధంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీను మణిబాబు, బండారు రాజా, అడబాల వెంకటేశ్వరరావు, పాండ్రంగి రాంబాబు, స్నేహ ఎంటర్ప్రైజెస్ సురేష్, రాయి సాయి, టీం మణికర్ణిక గున్నబతుల అనుష, రాయి సాగర్, హెల్పింగ్ వారియర్స్ సతీష్, బుదిరెడ్డి శ్రీనివాస్, సూరపురెడ్డి నరేష్, కురుమళ్ళ నాగేశ్వరరావు, సుధాకర్, సాయి, వెంకన్న, కుప్ప గణేష్, బుదిరెడ్డి వంశీ, పైడి బాబి, శ్రీను, చింతల నాని, కొయ్య లోవ కుమార్, పవన్, కింగం ప్రవీణ్ పాల్గొన్నారు.

## మందపల్లి శనేశ్వర స్వామి దేవస్థానానికి 5½ సెంట్ల భూమి విరాళం

దాతలను ఘనంగా సత్కరించిన ఆలయ అధికారులు



**కొత్తపేట,పెన్ పవర్ , జూన్ 15:** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానానికి భక్తులు ఉదారంగా భూమి విరాళం అందజేశారు. ఈతకోట గ్రామానికి చెందిన ప్రముఖ భక్తులు కర్రి లక్ష్మయ్య, ఆయన కుమారులు కర్రి శ్రీనివాసరావు,కర్రి చంద్రరావు కలిసి స్వామివారిపై ఉన్న అపార భక్తి, విశ్వాసాలకు గుర్తుగా ఈతకోట గ్రామ పరిధిలోని సర్వే నెం.414/4లో ఉన్న 5½ సెంట్ల మెరక భూమిని దేవస్థానానికి విరాళంగా సమర్పించారు. ఈ భూమిని ఇటీవల రావులపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో దేవస్థానం పేరున అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించి,దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు ధర్మకర్తల మండలికి అప్పగించారు.ఈ సందర్భంగా సోమవారం దాతలు కుటుంబ సభ్యులతో కలిసి మందపల్లి శనేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారు,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు, వేదపండితులు దాతలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.వేద ఆశీర్వచనాలు అందించి, స్వామివారి శేషవస్త్రం,చిత్రపటాన్ని బహూకరించారు. దేవస్థానం అభివృద్ధికి భక్తులు అందిస్తున్న సహకారం ఆదర్శప్రాయమని ఆలయ అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్‌బాబు, ఆలయ సిబ్బంది, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు. భక్తుల సహకారంతో దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## 28 ఏళ్ల సేవలకు ముగింపు.. ఏఎంసీ ఉద్యోగి యార్లగడ్డకు ఘన సన్మానం



**కొత్తపేట,పెన్ పవర్, జూన్ 15:**
కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) యార్డులో యార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన యార్లగడ్డ సత్యనారాయణ పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం మార్కెట్ యార్డులో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి, వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యార్లగడ్డ సత్యనారాయణ గత 28 సంవత్సరాలుగా మార్కెట్ యార్డులో అంకితభావంతో పనిచేస్తూ రైతులు, వ్యాపారులు,మార్కెట్ కమిటీకి విశేష సేవలు అందించారని కొనియాడారు. తన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ సహోద్యోగుల మన్ననలు పొందిన ఆదర్శ ఉద్యోగిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.అనంతరం చైర్మన్ పల్లి మంగాదేవి, వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు కలిసి యార్లగడ్డ సత్యనారాయణకు శాలువ కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. సహోద్యోగులు ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ సేవలను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన యార్లగడ్డ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

## టెన్త్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు సన్మానం తుమ్మలపల్లి - విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



**క గండేపల్లి, పెన్ పవర్, జూన్ 15:** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిలను జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి సాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత చదువులు అభ్యసించి తమ జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ప్రతి లక్ష్యాన్ని సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. అదేవిధంగా 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) అన్నపూర్ణ పర్యవేక్షణలో, స్కూల్ కమిటీ చైర్మన్ కంచర్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటరమణ,స్కూల్ చైర్మన్ కంచర్ల సుబ్రహ్మణ్యం, పోతుల మణికుమార్ (స్వామి )రామకుర్తి బ్రహ్మజీ, గుంటముక్కల చిన్న తదితరులు పాల్గొన్నారు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 10 రోజులుగా రోడ్డుపైనే విరిగిన చెట్టు

పట్టించుకోని పంచాయతీ అధికారులు.. ప్రమాదకరంగా మారిన పలివెల--గంటి రహదారి







**కొత్తపేట, పెన్ పవర్, జూన్ 15:** కొత్తపేట మండలం పలివెల--గంటి ప్రధాన రహదారిపై గాలుల కారణంగా విరిగిపడిన చెట్టును తొలగించడంలో పంచాయతీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సుమారు 10 రోజుల క్రితం బలమైన గాలులకు చెట్టు విరిగి రోడ్డుపక్కన పడిపోయినా ఇప్పటి వరకు అధికారులు స్పందించకపోవడంతో ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

విరిగిన చెట్టు ఉండటంతో పాటు కొమ్మలు రహదారిపైకి విస్తరించి ఉండటంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడంతో చెట్టు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికే పలువురు చెట్టు కొమ్మలకు తగిలి గాయపడిన ఘటనలు జరిగినప్పటికీ అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారి పలివెల, గంటి గ్రామాల మధ్య ప్రధాన రవాణా మార్గంగా ఉండటంతో నిత్యం వందలాది మంది వాహనదారులు, రైతులు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారు. అయినప్పటికీ ప్రమాదకరంగా మారిన చెట్టును తొలగించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాత స్పందించే బదులు ముందస్తుగా చర్యలు తీసుకుని చెట్టును వెంటనే తొలగించాలని స్థానికులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రహదారిని ప్రమాదరహితంగా మార్చాలని కోరుతున్నారు.

## అనాధ ఆశ్రమంలో వృద్ధులకు భోజనం పొట్లాలు పంపిణీ చేసిన లాయర్ వక్కలంక రమాకాంత్.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 15:** మండల పరిధి కొత్త యర్రవరం గ్రామానికి చెందిన లాయర్ వక్కలంక రమాకాంత్ ప్రత్తిపాడు మండలం పాదాలమ్మ గుడి వద్ద అనాధ శరణాయలో వృద్ధులకు భోజనం పొట్లాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ తన భార్య ఒక్కలంక సత్య జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ఎవరైనా పెళ్లిరోజు,పుట్టినరోజు తదితర కార్యక్రమాలు ఏమైనా ఉంటే మా సంస్థ ద్వారా వృద్ధులకు,అనాధలకు దాతల ఆర్థిక సహకారంతో భోజనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నేటి కార్యక్రమంలో వక్కలంక రమాకాంత్ భార్య సత్య జ్ఞాపకార్థం వృద్ధులకు, అనాధలకు 30 ఆహార పొట్లాలు పంపిణీ చేసి నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు సారా శ్రీను,దాసరి కృష్ణ,శ్రీను, దాసరి కృష్ణ, సాలా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు డొక్కా సీతమ్మ సేవా సంస్థ ఆర్థిక సహాయం.

ఇల్లు కట్టుకోవడం కోసం బాధితులకు ఆర్థిక సాయం చేయాలని డొక్కా సీతమ్మ సేవా సంస్థ పిలుపు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 15:** ఏలేశ్వరం నగర పంచాయతీ 20వ వార్డులో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితకుటుంబాలకు ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలని డొక్కా సీతమ్మ సేవా సంస్థ దాతలకు సోమవారం పిలుపు నిచ్చింది.ఐదు రోజుల క్రితం ఏలేశ్వరంలో రెండు పూరిళ్లు దగ్ధమై రోడ్డున పడ్డ రెండు కుటుంబాలకు ప్రతిరోజు ఏదో ఒక సంఘం సహాయం అందిస్తోంది. ఇల్లు దగ్ధమైన రోజే మొట్టమొదటగా స్పందించిన డొక్కా సీతమ్మ గారి సేవా సంస్థ నేటికి ఐదవ రోజు కూడా బియ్యం, బట్టలు, నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందించింది.నిరాశ్రయులైన వారికి కొంతమేర ఆర్థిక సాయం అందిస్తే గృహ నిర్మాణానికి ఉపయోగపడతాయి అని సంస్థ సభ్యులు అన్నారు.ప్రమాదం జరిగిన నాటి నుండి నేటి వరకు ఈ కుటుంబాలకు తమ వంతు సాయం అందించాలని కృషి చేస్తున్నామని వారు తెలిపారు.

# కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వర్క్ షాప్

**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 15:**గండేపల్లి మండలం సూరంపాలెం లో గల ఆదిత్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఏఐ టూల్స్ బై కేపీఎంజీ' అనే అంశంపై మూడు రోజుల అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం (ఎఫ్ డి పి ) ఘనంగా ప్రారంభమైంది.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా కుల్దీప్ తివారి, ఆయుష్మాన్ ఘోష్ మరియు ఓంకార్ జగ్తాప్ పాల్గొని శిక్షణ అందించారు.

మొదటి రోజు శిక్షణలో ఆదిత్య విశ్వవిద్యాలయంలో వివిధ రకాల ఏఐ పరికరాలు , వాటి ఉపయోగాలు మరియు ఆధునిక విద్యా బోధన విధానాలు వాటి ప్రాధాన్యత వివరించారు. ముఖ్యంగా "జెమినీ ఏఐ " వంటి అధునాతన ఏఐ సాధనాలను ఉపయోగించి సమాచార సేకరణ, కంటెంట్ తయారీ, పరిశోధన మరియు బోధన ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించే విధానాలను నిపుణులు వివరించారు.అలాగే ప్రస్తుతం ఏ ఐ యుగంలో ప్రాధాన్యత సంతరించుకుంటున్న మల్టీ ఏజెంట్ వర్క్‌ఫ్లో గురించి వివరించారు. ఇందులో అనేక ఏఐ ఏజెంట్లు కలిసి ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించేందుకు వివిధ పనులను విభజించుకుని పూర్తి చేసే విధానం, దీని ద్వారా పరిశోధన, సమస్య పరిష్కారం మరియు ఆటోమేషన్ ప్రక్రియలు ఎలా మెరుగుపడతాయో ఉదాహరణలతో తెలియజేశారు.ప్రస్తుత సమాజంలో, ముఖ్యంగా విద్యా బోధనా రంగంలో ఏఐ టూల్స్ పాత్ర ఎంత ముఖ్యమైనదో వారు క్లుప్తంగా వివరించారు. ఈ రోజుల్లో 'ప్రాంప్ట్ ఇంజినీరింగ్' అనే అంశంపై అధ్యాపకులు పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ రంగంలో చేసే పరిశోధనలు భవిష్యత్తుకు ఎంతో



ఉపయోగపడతాయని నిపుణులు ఉదాహరణలతో వివరించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయానికి చెందిన సుమారు 200 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం అధ్యాపకులు తమకు ఉన్న పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-చాన్సెలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్-చాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్-చాన్సలర్ (అకడమిక్) డా. ఎస్. రమాశ్రీ, ప్రో వైస్ చాన్సలర్ (ఇంజనీరింగ్ మరియు సైన్సెస్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డా. ఎం.వి. రాజేష్, ఫ్రెష్‌మన్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ డీన్ డా. ఎ. వానతి, విభాగాధిపతి డా. టి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పచ్చిరొట్ట పంటలతో భూసారం పెంపు....



**శంఖవరం పెన్ పవర్ జూన్ 15:-** రైతులు తమ పంట పొలాల్లో భూసారాన్ని వివిధ పచ్చిరొట్ట పంటలు మరియు పి ఎం డి ఎస్ పంటల సాగుతో కాపాడుకోవచ్చని వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు సూచించారు.కేత్ బచావో అభియాన్ లో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం లో పి ఎం డి ఎస్ పంటల సాగును రైతులతో పరిశీలించి ఈ పంటలతో భూసారం పెరగడమే కాక నేలలోని సూక్ష్మజీవుల వృద్ధిని ప్రోత్సహిస్తాయని,నేలలో తేమ శాతాన్ని పెంచుతాయని వివరించారు.అనంతరం రైతులతో ఎల్నినో ప్రభావం గూర్చి, వివిధ వరి రకాల గూర్చి చర్చించారు. ఏ ఈ ఓ శ్రీనివాస్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సత్తిబాబు, వెంకటేశ్వర రావు, బాబురావు, రైతులు పాల్గొన్నారు.

# గంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు స్టేషనరీ పంపిణీ






**అల్లవరం, పెన్ పవర్, జూన్ 15:**సోమవారం మోసుగంటి గంగయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అయిన మోసుగంటి వెంకటేశ్వరరావు మరియు ప్రధాన కార్యదర్శి విజయకుమారి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్, సాకుర్రు గరువు పాఠశాల పిల్లలకు 25 వేల రూపాయలు విలువైన రాత పుస్తకాలు మరియు ఇతర స్టేషనరీ పంపిణీ అందజేశారు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ జ్ఞానము మరియు కరుణ మా వారసత్వం అని,మానవసేవయే మాధవ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అధ్యక్షులు సందేశం అన్నారు మరొక దాత రుద్రరాజు రమేష్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అమలాపురం మండల ఉపాధ్యక్షులు పొలమూరి బాలకృష్ణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మ పాల్ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ శిరగం ఫణీంద్రరావు బండారులంక రాజపత్ర ప్రధానోపాధ్యాయరాలు బాల మాజీ సర్పంచులైన గుత్తుల చిరంజీవి రావు,ఆకుల సత్యనారాయణ,చొల్లంగి సాయిబాబా,ములపర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఆశాకిరణంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్

50కి పైగా సంస్థల పాల్గొనిక -- 283 మంది అభ్యర్థుల ఎంపిక





**రామచంద్రపురం, పెన్ పవర్ జూన్ 15:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 46వ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది.సోమవారం రామచంద్రపురంలోని వి.ఎస్.ఎం ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఈ జాబ్ మేళాలో 50కి పైగా ప్రముఖ సంస్థలు పాల్గొనగా,వేలాది మంది యువతీ యువకులు హాజరయ్యారు.

10వ తరగతి,ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, బీటెక్,ఎంబీఏ, ఐటీఐ,డిప్లొమా తదితర అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, నిరుద్యోగ యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఉందని, యువత తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ జాబ్ మేళాను సందర్శించి మాట్లాడుతూ, రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు మహిళలకు స్వయం ఉపాధి కోసం వివిధ వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 4,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉందన్నారు.

**283 మంది అభ్యర్థుల ఎంపిక**

ఈ మెగా జాబ్ మేళాలో మొత్తం 283 మంది అభ్యర్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఎంపికైన వారిలో అమర్ రాజా -- 4 మంది, గ్రీన్ టెక్ -- 7, ఎంఆర్ఎఫ్ -- 15, అపోలో ఫార్మసీ -- 11, మెడిప్లస్ -- 6, హెటిరో -- 10, జీకే స్టాఫింగ్ -- 40, వీఎల్ఆర్ -- 15, సప్తగిరి ఎంటర్‌ప్రైజెస్ -- 57, క్వెస్ కార్ప్ -- 36, ఏడికో -- 16, టీవీఎస్ -- 15, బ్లూ ఓషన్ -- 34, సీఐఐ -- 10, మదర్‌సన్ -- 7 మంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి భవన్ అధినేత రామ్ కుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు,
ప్రజాప్రతినిధులు,నాయకులు,పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, వాసంశెట్టి సత్యం,మంత్రి వాసంశెట్టి సుభాష్, ఉపాధి భవన్ అధినేత రామ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# తహశీల్దార్ ను కలిసిన శంఖవరం గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు....



**శంఖవరం పెన్ పవర్ జూన్ 15:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడునియోజకవర్గం లో శంఖవరం మండలం నూతన తహశీల్దార్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మొసలి సూరిబాబును శంఖవరం గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. గ్రామ అభివృద్ధి
కమిటీ సభ్యులైన సామాజిక కార్యకర్త మేకల కృష్ణ, బొమ్మిడి సత్య నారాయణ (చిట్టిబాబు), బొర్రా సత్తిబాబు, పర్వత రామకృష్ణ, గునపర్తి అపురూప్, రేలంగి వెంకట సత్య నారాయణ (దొంగబాబు) నూతన తహశీల్దార్ సూరిబాబును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సామాజిక కార్యకర్త మేకల కృష్ణ, సభ్యులు మాట్లాడుతూ శంఖవరం మండలంలో నెలకొన్న పరిస్థితులపైన, ఇండ్ల స్థలాల దురాక్రమణలు,రెవెన్యూ రీ సర్వేలో నెలకొన్న సమస్యలపైన, ఆయా గ్రామాల్లో గత కొంతకాలంగా నియామకం ఒక చోట, విధులు మరోచోటగా కొందరు విఆర్వోలు ఉన్నారని, వారిని పూర్తిస్థాయి విఆర్వోలుగా నియమించాలని కోరారు.ం

# "మీ చిరునవ్వుతో లోకాన్ని మరింత అందంగా మార్చండి" -- డా. అడ్డాల



**కాకినాడ, పెన్ పవర్,జూన్ 15:** నేషనల్ స్మైల్ పవర్ డే సందర్భంగా స్థానిక రామనయ్యపేట పాఠశాలలో దంత వైద్యులు డా. అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత ఆరోగ్య సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు టూత్‌పేస్టులు, టూత్‌బ్రష్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ 15న 'నేషనల్ స్మైల్ పవర్ డే'ను జరుపుకుంటారని తెలిపారు.ఒక చిన్న చిరునవ్వు మన జీవితాల్లో ఎంతో సానుకూల మార్పును తీసుకురాగలదని గుర్తుచేయడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశమన్నారు.నవ్వడం అనేది కేవలం ఒక ముఖ కవళిక మాత్రమే కాదని, అది ఒత్తిడిని తగ్గించి ఆనందాన్ని పెంచే గొప్ప శక్తి అని పేర్కొన్నారు. మనం నవ్వినప్పుడు మెదడు నుండి ఎండార్ఫిన్లు, డోపమైన్, సెరోటోనిన్ వంటి హార్మోన్లు విడుదలవుతాయని,ఇవి సహజసిద్ధమైన పెయిన్‌కిల్లర్లుగా పనిచేసి మనల్ని సంతోషంగా ఉంచుతాయని వివరించారు.అలాగే చిరునవ్వు గుండె వేగాన్ని, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటంతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని చెప్పారు. నిరంతరం నవ్వుతూ ప్రశాంతంగా ఉండే వారిలో వ్యాధి నిరోధక శక్తి మెరుగ్గా ఉంటుందని పలు పరిశోధనలు సూచిస్తున్నాయని తెలిపారు."ఒకరి ముఖంలో చిరునవ్వు పూయించడం కంటే గొప్ప శక్తి మరొకటి లేదు. మీ చిరునవ్వుతో మీ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మరింత అందంగా మార్చండి" అని డా.అడ్డాల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాటు సారాయి కేసుల్లో నలుగురు అరెస్టు

* నాటు సారా విక్రయాలపై కఠిన చర్యలు
* ఎక్సైజ్ శాఖ హెచ్చరిక




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 15:** విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆదేశాల మేరకు పోలవరం జిల్లా రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గంగవరం, రంపచోడవరం మండలాల్లో ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడుల్లో పాత నాటు సారాయి కేసులకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితులను సోమవారం రంపచోడవరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. నాటు సారాయి తయారీ, విక్రయాలు లేదా రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. హెచ్చరికలు పట్టించుకోని వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసి రూ.1 లక్ష వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. ఎవరైనా నాటు సారాయి తయారీ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్‌కు తెలియజేయాలని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కుసుమరాయిలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గంగవరం, పెన్ పవర్ జూన్ 15**: పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం ఆముదాలబంధ పంచాయతీ పరిధిలోని కుసుమరాయి గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. దూర ప్రాంత గ్రామాల్లోని ప్రజలు వైద్యం కోసం బయటకు వెళ్లలేని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గంగవరం మండలంలో ఈ నెలలో ఏడు గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎక్స్ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సారపు కామరాజు దొర, సవలం శ్రీనివాసు, డాక్టర్ నిఖిత్, జీఎన్ఎం చిట్టి, ఫార్మసిస్ట్ స్వర్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు శ్రీకాంత్, కందుల సాయి, కుంజం రామకృష్ణ దొర, సిబ్బంది నాని, ఆశా వర్కర్ మంగాయమ్మతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న "డ్రోన్ సాంకేతికతపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం"






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 15:** డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని ఉద్యాన కళాశాల, వెంకటరామన్నగూడెంలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న "డ్రోన్ సాంకేతికతపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం"ను విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. కె. ధనుంజయ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఉద్యాన పంటల పర్యవేక్షణ, భూభాగ పటాల తయారీ, పరిశోధన కార్యకలాపాలు, పంటల నిర్వహణ తదితర రంగాలలో డ్రోన్ సాంకేతికతకు విశేష ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని భవిష్యత్తులో లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న విశ్వవిద్యాలయ ఉద్యానశాఖ డీన్ డా. బి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు డ్రోన్ సాంకేతికతలో ప్రాయోగిక నైపుణ్యాలు అందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎన్.బి.వి. చలపతిరావు, ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు డా. బి.ఎం. చెన్నకేశవులు మరియు సహ–పరిశోధకులు డా. ఎన్. ఇమ్మాన్యుయేల్ కార్యక్రమ లక్ష్యాలు, శిక్షణ విధానం గురించి వివరించారు. ఈ శిక్షణలో డ్రోన్‌ల నిర్మాణం, అనుకరణ (సిమ్యులేటర్) ఆధారిత శిక్షణ, ప్రత్యక్ష డ్రోన్ నిర్వహణ, డ్రోన్ ఎగరవేత (ఫ్లయింగ్) మరియు నిర్వహణకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు సమగ్ర శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖరీఫ్--2026 సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని " కేట్ బచావో అభియాన్ పై అవగాహన




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 15.** ఐసీఏఆర్–అటారి జోన్--శ పరిధిలోని కేవీకే, డా. వైఎస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీ, వేంకటరామన్నగూడెం ఆధ్వర్యంలో దెందులూరు గ్రామంలో ఖరీఫ్--2026 సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని " కేట్ బచావో అభియాన్ పై అవగాహన కార్యక్రమాన్ని 15.06.2026 సోమవారం న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. కె. అర్చన, శాస్త్రవేత్త (వ్యవసాయ విస్తరణ) రైతులకు సమతుల్య ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం పరిరక్షించబడటంతో పాటు పంట దిగుబడులు మరియు నాణ్యత మెరుగుపడుతాయని వివరించారు. అలాగే నేల పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, నేల పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా ఖర్చులు తగ్గి, అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. గ్రీన్ మ్యాన్యూరింగ్ ద్వారా నేల సేంద్రియ కార్బన్ పెరిగి భూసారం మెరుగుపడుతుందని వివరించారు.


## వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన ర్యాలీని పెద్దఎత్తున విజయవంతం చేసిన ప్రతీ వైసీపీ కార్యకర్తకు కృతజ్ఞతలు: వడ్డి రఘురామ్ నాయుడు





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 15**:పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలో శుక్రవారం కూటమి ప్రభుత్వ పనితీరుకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ వైకాపా కేంద్ర కార్యాలయం ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెద్దఎత్తున హాజరై ర్యాలీలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ నలుమూలల నుంచి స్వచ్ఛందంగా ఎండలను లెక్కచేయకుండా వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. అధిక సంఖ్యలో జనసమొహం పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. . వైఎస్సార్ సీపీ చేపట్టిన నిరసన బైక్ ర్యాలీకి ఒక్కసారిగా తాడేపల్లిగూడెం ఉలిక్కిపడిందన్నారు. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా, నా పిలుపును గౌరవించి నిరసన బైక్ ర్యాలీలో అడుగులో అడుగు వేసిన ప్రతి కార్యకర్తకు తానెప్పుడూ అండగా ఉంటానన్నారు. మీ ఆదరణ, మీ భాగస్వామ్యం, మీ పోరాట స్ఫూర్తే ఈ కార్యక్రమ విజయానికి నిజమైన బలమని, మీ అందరి ప్రేమ, అభిమానం, నమ్మకం, పార్టీపై ఉన్న అంకితభావమే ఈ ర్యాలీని ఘనవిజయం చేసిందన్నారు. నా పిలుపును గౌరవించి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, మీ ప్రేమాభిమానాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని వెల్లడించారు.

## ఆక్వా సంక్షోభానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఎన్నడూ లేని విధంగా రొయ్య రైతులు కన్నీళ్లు ఈ ప్రభుత్వంలోనే





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 15** :నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం ఆక్వా రైతుల సమస్యలపై సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న తాడేపల్లిగూడెం వైస్సార్సీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు ఆక్వా సంక్షోభానికి అధికారంలో ఉన్న ప్రభుత్వమే బాధ్యత వహించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు గారు డిమాండ్ చేశారు. ఎన్నడూ లేని విధంగా రొయ్య రైతులు కన్నీళ్లు ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామని, రొయ్యల ధరలు అమాంతం పడిపోయి రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆక్వా రైతులకు అండగా వైఎస్సార్ సిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నామని అన్నారు. ఆక్వాకు సబ్సిడీ విద్యుత్ ను ఎగ్గొట్టడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం కొత్త ఎత్తుగడలు వేస్తుందని, రైతులకు ఉపయోగపడే విధంగా లేదన్నారు. ఈ చంద్రబాబు ప్రభుత్వం ఆక్వా రైతుల జీవితాలతో చలగాటమాడుతోందని అన్నారు. జీవో 169 ఆక్వా రైతులను వంచిందేందుకే తప్ప వారిక మాత్రం మేలు చేయదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ లకు రూ 1.50 విద్యుత్ సబ్సిడీ ఇస్తామని హామీ ఇచ్చారని, అన్నారు

## వామ్స్--2027 నిర్వహణ బాధ్యతలు శశి ఇంజనీరింగ్ కళాశాలకు అప్పగింత.




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 15:** తెలంగాణ రాష్ట్రంలోని నర్సాపూర్‌లో నిర్వహించిన ఐ ఇ ఇ ఇ వైర్‌లెస్, యాంటెన్నా ఌ మైక్రోవేవ్ సింపోజియం (వామ్స్) 2026 ముగింపు కార్యక్రమంలో, తదుపరి ఐ ఇ ఇ ఇ వైర్‌లెస్, యాంటెన్నా ఌ మైక్రోవేవ్ సింపోజియం (వామ్స్) 2027 నిర్వహణకు సంబంధించిన వామ్స్ జెండాను శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్ కు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, వామ్స్ వ్యవస్థాపకులు డా.సుధాకర రావు, వామ్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డా . పి.సతీష్ రామ చౌదరి, వామ్స్ సెక్రటరీ డా.సమీర్ చక్రవర్తి, బి.వి.ఆర్.ఐటీ. డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్, తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించారు. దేశ, విదేశాల నుంచి పరిశోధకులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు మరియు పరిశ్రమల నిపుణులు పాల్గొనే ఈ అంతర్జాతీయ సదస్సును 2027లో శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ ఆతిథ్యం ఇవ్వనుండటం సంస్థకు గర్వకారణమని వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ తెలిపారు. ఈ అంతర్జాతీయ సదస్సు ద్వారా వైర్‌లెస్ కమ్యూనికేషన్, యాంటెన్నా మరియు మైక్రోవేవ్ సాంకేతిక రంగాల్లో నూతన పరిశోధనలకు వేదిక కల్పించబడుతుందని వారు పేర్కొన్నారు.

## ఈ నెల 17న మోతుగూడెం పోర్‌బే డ్యామ్ వద్ద యోగాంధ్ర కార్యక్రమం



### 21న జిల్లా స్థాయి ముగింపు వేడుకలు

### 18న ప్రభుత్వ రెండేళ్ల పాలనపై భారీ అవగాహన సభ

### కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 15:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని "హెల్త్ ఫర్ యోగా ఏజింగ్" థీమ్‌తో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జూన్ 17న చింతూరు మండలం మోతుగూడెం పరిధిలోని పోర్‌బే డ్యామ్ వద్ద ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. అలాగే జూన్ 20న గిరిజనులతో థీమాటిక్ యోగా, జూన్ 21న రంపచోడవరంలో జిల్లా స్థాయి యోగాంధ్ర ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో యోగాంధ్ర కార్యక్రమాల ఏర్పాట్లు, అంతర్జాతీయ యోగా దినోత్సవ ముగింపు వేడుకలు, అలాగే జూన్ 18న రాష్ట్రంలో ప్రభుత్వ రెండేళ్ల పాలన సందర్భంగా చేపట్టనున్న అవగాహన సభ నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 17న ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు పోర్‌బే డ్యామ్ వద్ద యోగ గురువులు, పీడీల ఆధ్వర్యంలో యోగా సాధన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యోగ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతిరోజూ కనీసం 45 నిమిషాలు యోగా సాధన చేయడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. సూర్య నమస్కారాలు చేయడం ద్వారా శరీరానికి అవసరమైన విటమిన్–డి లభిస్తుందని తెలిపారు. జూన్ 18న రాష్ట్రంలో ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా సుమారు 5 వేల మందితో భారీ అవగాహన సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు లబ్ధిదారుల అనుభవాలను పంచుకునే కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖలు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి పథకాల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, ఆర్డీవో కె. స్వాతి, డీఆర్ఓ పి. అంబేద్కర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజినీర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com